క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి : భువనగిరి పట్టణంలో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విద్యానగర్, బంజారాహిల్స్, తారకరామనగర్, ప్రగతినగర్, పహిడీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి ఆయా కాలనీ ప్రజలు సహకరించాలని కోరారు.

రామన్నపేట : మండలంలోని తుమ్మలగూడెం (ఇంద్రపాలనగరం) 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఎం.కోటేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మలగూడెం, బోగారం, సిరిపురం గ్రామాలతో పాటు హెచ్‌పీసీఎల్‌కు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

చౌటుప్పల్ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కై రంకొండ అశోక్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నాతి మల్లేషం, పొట్టబత్తిని బాలరత్నం, ఊదరి దివ్య, పులిగిల్ల శ్రీనివాస్‌చారి, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యర్శులుగా పబ్బతి శేఖర్, యాస అశోక్‌రెడ్డి, కార్యదర్శులుగా బర్మ నాగరాణి, చింతల మల్లేష్, పగిళ్ల లింగారెడ్డి, కొలను జనార్దన్‌రెడ్డి, బాలగోని లింగస్వామి, కోశాధికారిగా ఎరుకల కల్పన, సభ్యులుగా వనం సత్యనారాయణ,తోకల మహేందర్‌రెడ్డి, కొయ్యడ స్వామి, ఆకారపు శివ, బద్దం రవీందర్, బోయ అంజలి, తాటి అశ్విని, కంచర్ల పవిత్ర, పక్కీరు పారిజాత, పనసగుని గీతలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, బత్తుల జంగయ్య, బాతరాజు సత్యం, కట్ట కృష్ణ, అల్మాసిపేట గౌతం. పబ్బు వంశీ, మన్నె జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగదేవమ్మ పండుగ

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో సోమవారం గంగదేవమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని పూజలు చేశారు. ఆయనతో పాటు ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ యాదగిరిరెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఆకవరం లక్ష్మణాచారి, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు గౌడ్ ఉన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి: ఉపాధి నైపుణ్యాలు పెంచాలనే లక్ష్యంతో యూనిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జగదీశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధి అవకాశాలపై 30 రోజుల పాటు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 2020–24 సంవత్సరంలో గురుకులాల్లో చదివిన 18 – 25 సంవత్సరాల వయస్సు లోపు వారు ఈ నెల 20వ తేదీలోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7989584017ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తులకు ఆహ్వానం

గుండాల : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ ఏడాది నుంచి అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు ప్రారంభిస్తున్నట్లు ఎస్‌ఓ విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూపులో 40 సీట్లకు అవకాశం ఉందన్నారు. కోర్సులో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మించనున్న అదనపు గది నిర్మాణానికి సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, షాధీఖానా చైర్మన్ ఎండీ.రహీం, మాజీ కౌన్సిలర్లు బొడిగె అరుణబాలకృష్ణ, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, ఆవుల ఏసు, ఎజాస్‌పాష, బత్తుల విప్లవ్‌కుమార్, దేప రాజు పాల్గొన్నారు.

తిమ్మాపురం నారాయణరెడ్డికి ఎమ్మెల్యే నివాళి

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం నారాయణ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందడి రవిందర్‌రెడ్డి, గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, బత్తుల క్రిష్ణగౌడ్ మాజీసర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నారసింహ, కూరెళ్ల నర్సింహాచారి, స్వప్నారవిందర్ ఉన్నారు.

ఇష్టానుసారంగా ఫ్లెక్సీల ఏర్పాటు

- రోడ్లకు ఇరువైపులా.. డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు
- ప్రమాదకరంగా మారుతున్నా పట్టించుకోని అధికారులు



డివైడర్ మధ్యలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు



రోడ్డు వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వివిధ పార్టీలకు రాజకీయ పార్టీలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెళ్లిళ్లు, పుట్టిన రోజులు, దుకాణాల ప్రారంభోత్సవాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ప్రోగ్రాం జరిగినా ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇరుకుగా ఉన్న రోడ్లు, ఫ్లైఓవర్లపై గల విద్యుత్ స్తంభాలకు చిన్నచిన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం, వాటిని వెంటనే తొలగించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఒకటి రెండు రోజులకు అవి సగం తెగి రోడ్లపై ప్రమాదకరంగా వేలాడుతుండడంతో వాటిగుండా ప్రయాణించే ప్రయాణికులు ముఖ్యంగా కార్లు, ద్విచక్ర వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండా కాలం కావడంతో భారీ ఈదురు గాలులు వీస్తుండడంతో రోడ్లు, ఫ్లైఓవర్లకు ఇరువైపులా ఏర్పాటు చేస్తున్న చిన్న చిన్న ఫ్లెక్సీలు మొదలుకుని భారీ ఫ్లెక్సీలు ఎప్పుడు కూలి ఎవరీ మీద పడుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

అనుమతి తప్పని సరి .

వాస్తవానికి ఫ్లెక్సీల ఏర్పాటు ఏర్పాటు చేయాలంటే మున్సిపాలిటీ నుంచి అనుమతులు తీసుకోవాలి. అనుమతుల కోసం మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకొవాల్సి ఉంటుంది. దరఖాస్తులను పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితిని బట్టి అనుమతులు ఇవ్వాలా..వద్దా అని మున్సిపల్ అధికారులు నిర్ణయం తీసుకుంటారు. కానీ, ఎక్కడా ఇవి అమలు కావడం లేదు. ఎక్కడపడితే అక్కడ, ఎవరికిష్టం వచ్చినట్టు వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఫ్లెక్సీల ఏర్పాటుపై కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంతో పాటు రోడ్లకు ఇరువైపులా, డివైడర్ల మధ్యలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరతున్నారు.

తిరంగా యాత్రను జయప్రదం చేయాలి

భువనగిరి: తిరంగా యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ అన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న తిరంగా యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. వాసవీ క్లబ్, కిరాణం, ఎలక్ట్రానిక్ దుకాణాలు, న్యాయవాదులను కలిసి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరంగా ర్యాలీలో విద్యార్థి సంఘాల, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, యాత్ర కో కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అచ్చయ్య,ఓబీసీ నాయకులు డీఎల్ఎన్ గౌడ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రత్నపురం బలరాం, కృష్ణాచారి, నాయకులు శ్రీశైలం, కోల్లోజు సతీష్, నర్సింహ రావు, సంతు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు రెవెన్యూ అధికారుల సన్మానం



రైతు వెంకన్నను సన్మానిస్తున్న అధికారులు

మోత్కూరు : ధరణిలో తన పేరుమీదకు వచ్చిన భూమిని స్వచ్ఛందంగా రద్దు చేయించుకుని అసలైన రైతుకు భూమిని బదలాయించిన రైతును రెవెన్యూ అధికారులు సోమవారం సన్మానించారు. వివరాల ప్రకారం.. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన వరికుప్పల వెంకన్న పేరున పాడిచేడు గ్రామ శివారులోని 4 ఎకరాల భూమి పట్టా వచ్చింది. ఆ భూమి వాస్తవానికి అనాజిపురం గ్రామానికి చెందిన వరికుప్పల అనిత పేరు మీద 2023 వరకు పట్టా ఉంది. ఆ తర్వాత క్రమంలో వరికుప్పల వెంకన్న పేరు మీదకు వచ్చింది. దీంతో వెంకన్న తన పేరుమీదకు వచ్చిన భూమిని స్వచ్ఛందంగా వరికుప్పల అనిత పేరు మీదకు బదలాయించాడు. దీంతో రైతు వెంకన్నను రెవెన్యూ అధికారులు సోమవారం శాలువా కప్పి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఉపేందర్, గిర్దవార్ దాసరి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు



చౌటుప్పల్ : ధాన్యం కొనుగోళ్ల వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓ రైతు భుజంపై చేయి వేసి నడుచుకుంటూ మాట్లాడారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని తెలిపారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం దిగుమతికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఆర్డీఓ వెల్మ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, మార్కెట్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

చౌటుప్పల్ రూరల్: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ డీఎస్‌ఓ కు ఫోన్ చేసి రైస్ మిల్లుల దగ్గర ధాన్యం దిగుమతిలో జరుగుతున్న ఆలస్యం ఆవుతుందని ఆరా తీశారు. హమాలీ కొరత లేకున్న దిగుమతి ఆలస్యం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దిగుమతి చేసుకోవడంలో మిల్లర్లు కొర్రీలు పెడితే సహించేది లేదన్నారు. వీలైనంత త్వరగా అన్ని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తూకం వేయడంతో పాటు మిల్లర్లకు ఎగుమతి చేయాలని సూచించారు. ధాన్యం డబ్బులు వెంటవెంటనే రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, ఏఈఓ శంకరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కంటి నిరంజన్‌గౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, సింగిల్ విండో సెక్రటరీ ఎరుకల రమేష్ ఉన్నారు.

నేటి తరానికి సుందరయ్య జీవితం ఆదర్శం



రామన్నపేట : పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



వలిగొండ : పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వలిగొండ : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మందడి సత్తిరెడ్డి, కల్కూరి రాం చంద్రం, హరిదాసు నర్సింహ, కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, శోభ, వెంకటేశం, నరేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

మోత్కూరు : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, నాయకులు మెతుకు అంజయ్య, కందుకూరి అంజయ్య, కందుకూరి నర్సింహ, కందుకూరి అంజమ్మ, గుండు లక్ష్మి, తీగల సావిత్రి, ఎండీ.తహేరా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శోభానాద్రీపురంలో..

రామన్నపేట : నేటి తరానికి ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మండలంలోని శోభనాద్రిపురంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగటి ఉపేందర్, ఎండీ రశీద్, బొడిగె రజిత, గోగు లింగస్వామి, కొమ్ము అంజయ్య, ఎర్ర సాయిలు, బొడిగె సుదర్శన్, లతీఫ్, భీంపాక ప్రశాంత్, జంగిలి కుమార్, రవిజ్యోతి, ఎర్ర చైతన్య, భిక్షపతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



హరీష్‌రావుకు శ్రీలక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్నబీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులంతా సిద్ధం కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. యాదగిరిగుట్ట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో వెళ్లి హరీష్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా తన్నీరు హరీష్‌రావుకు గొంగిడి మహేందర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ గుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేసి సన్మానించారు. అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ పలు విషయాలపై చర్చించారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నాయకులకు ధైర్యనిచ్చారని గొంగిడి మహేందర్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలిపి బీఆర్ఎస్‌ను అధిక సీట్లలో గెలిపించుకోవాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల కోశాధికారి మారెడ్డి కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, నాయకులు గునగంటి బాబురావుగౌడ్, బీసీ విభాగం అధ్యక్షుడు కవిడే మహేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ మేకల రాజు తదితరులున్నారు.

ముందుగానే గుర్తిస్తే క్షయ వ్యాధిని నివారించొచ్చు

- డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు చేస్తున్న వైద్యులు

భూదాన్‌పోచంపల్లి : ముందుగానే గుర్తిస్తే క్షయ వ్యాధిని నివారించొచ్చని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మండల పరిధిలో టీబీ చికిత్స తీసుకుంటున్న రోగుల కుటుంబ సభ్యులకు సీవై టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీని ముందస్తు గుర్తించి వెంటనే చికిత్స తీసుకుంటే ఇతరులకు సోకకుండా కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ, లెప్రసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్లు సాయి, శోభ, మండల వైద్యాధికారిణి శ్రీవాణి, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, టీబీ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, నోడల్‌పర్సన్ ఎంఏ బేగ్, ల్యాబ్‌సూపర్‌వైజర్ అశ్విని, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్, బాబు, జానకి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తాటిచెట్లు నరికిన వారిపై చర్య తీసుకోవాలి

ఆలేరు: మండలంలోని సర్వేనంబర్ 1028లో కల్లు పారే పది తాటి చెట్లను నరికివేసిన వారిపై చర్య తీసుకోవాలని ఆలేరు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గణగాని శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. తాటి చెట్ల నరికివేతకపై సోమవారం ఆలేరు పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చెట్లు నరికివేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మొరిగాడి వెంకటేష్, బాలరాజు,గణగాని రాముగౌడ్, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని కిరాణం అండ్ జనరల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా డిల్లీ శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కైరంకొండ వెంకటనర్సయ్య, ఊర కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శిగా లింగాల లింగస్వామి, కోశాధికారిగా తడకమల్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుత్తా సురేందర్‌రెడ్డిడ, వీరోజీ, సహాయ కార్యదర్శులుగా చల్లా మహేందర్‌రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా నరసింహరాజు, సభ్యులుగా ఉప్పల కృష్ణ, ఎర్ర వెంకటేశం, గట్టు సాయికిరణ్, గుడుగుంట్ల వెంకటేశ్, మంచికంటి శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పెద్దింటి బుచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్త, పబ్బు రాజు, సుర్వి నర్సింహ, ఊడుగు మల్లేష్, బడుగు శ్రీరాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

మోత్కూరు : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీపీఐ మండల కౌన్సిల్ సమావేశాన్ని చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విస్ బ్యాంకులో భారతీయుల బ్లాక్ మనీ తీసుకొచ్చి ప్రతి ఇంటికి రూ.15 లక్షలు ఇస్తానని చెప్పి ప్రజలను బీజేపీ మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల శేఖర్‌రెడ్డి, తిరుపతయ్య, రాములు, తాడూరు లక్ష్మీనర్సయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటం

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందని సీపీఐ మండల కార్యదర్శి గోడ్డ నాగభూషణ్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూన్ 1న నిర్వహిస్తున్న సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలన్నారు. మండల మహాసభలో మండల నూతన కమిటీ ఎన్నికోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, నాయకులు సుర్కంటి సాయిరెడ్డి, సంగెం గణేశ్, కంటె శ్రీశైలం, వంగరి నర్సింహ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

బొమ్మలరామారం : నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, ఎనగళ్ల రాజప్ప, రేపాక మీనయ్య, పల్లపు మల్లేష్, ఎడిజర్ల సాయిలు, భారతమ్మ, విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్య తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులు పూర్తి చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, పిట్టల బాలరాజ్, దాసరి మధు, బట్టు మహేందర్, సిరిపంగ శివలింగం, దేవేందర్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తుంగ గోవర్ధన్ కుటుంబానికి సోమవారం 1994–95 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు లక్షా ఆరువేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం గోవర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాతల నుంచి సమకూర్చిన రూ.60వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఏళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కట్ట నర్సింహరెడ్డి, దంతూరి రామయ్య, బెల్లంకొండ అండాలు, కట్ట సతీష్‌రెడ్డి, కట్ట అంజిరెడ్డి, రమేష్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 10వ వార్డుకు చెందిన చేరాల హిందూజ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఎస్ఎస్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 66,570ల నగదును సోమవారం యువతి తల్లి మహేశ్వరికి అందజేశారు. అదేవిధంగా 101 యూత్ అసోసియేషన్ తరపున రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీషరీఫ్, వంగూరి బాలకృష్ణ, వంగూరి క్రాంతికుమార్, చేరాల లింగస్వామి, వేముల సుమన్‌గౌడ్, పుప్పాల రవి, చేరాల సుధీర్‌కుమార్, చేరాల కిరణ్, చేరాల విక్రమ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని రాఘవాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది జి.సృజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని సోమవారం పంచాయతీ కార్యదర్శి తిరుమల చారి, సిబ్బంది పరామర్శించారు. పంచాయతీ తరపున రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఆరె ప్రశాంత్, మేకల ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా కళాశాల మైదానం



జూనియర్ కళాశాల మైదానంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం చెత్త చెదారంతో అపరిశుభ్రంగా తయారై డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. కళాశాల ప్రహరీని అనుకోని ఉన్న ఇళ్లు, దుకాణదారులు ప్రహరీ మీదుగా చెత్తను కళాశాల గ్రౌండ్‌లో వేస్తుండడంతో పాటు ఇటీవల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారికి కళాశాల మైదానంలోనే మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. భోజనం చేసిన ప్లేట్లు, గ్లాసులను కళాశాల ఆవరణలోనే పడేస్తుండడంతో కళాశాల మైదానం చెత్తాచెదారంతో నిండిపోతోంది. దీంతో దోమలు, ఈగల వ్యాప్తి చెంది దుర్వాసన వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కళాశాల గ్రౌండ్‌లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ

ఆలేరు: ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన రవితేజ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాపోలు ప్రకాష్, నిర్మల, ఆదిత్య, స్నేహితులు రాము, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు..

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సోమవారం పాలకుర్ల వెంకటేశం సహకారంతో పండ్లు, బిస్కెట్లు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, బాల్ రాజు, వెంకటేష్, శ్రీకాంత్, సాయి కుమార్, మత్స్యగిరి పాల్గొన్నారు.

గోశాలకు పశుగ్రాసం అందజేత

తుర్కపల్లి : మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర రెడ్డి సోమవారం యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలకు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంలో వరి కోత అనంతరం 150 కట్టల గడ్డిని సేకరించి మూగ జీవాలకు గ్రాసం దానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.